APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 108 | సెప్టెంబర్ 07 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల : 5 రూ.

## అదుపుతప్పి వాహనాలపైకి దూసుకెళ్లిన కార్గో విమానం.. ఐదుగురి మృతి..

అమెరికాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కార్గో విమానం రన్‌వే నుంచి అదుపుతప్పి వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. మియామీ అధికారులు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో అమెజాన్ కార్గో విమానం ప్యూర్టో రికోలోని సాన్ జువాన్ నుంచి మియామీ ఎయిర్‌పోర్ట్‌లోని రన్‌వేపైకి వచ్చింది. రన్‌వేపై వెళుతున్న సమయంలో విమానం ఒక్కసారిగా అదుపుతప్పింది. వాహనాలను ఢీకొడుతూ ముందుకు దూసుకెళ్లి ఆగిపోయింది. ఆ వెంటనే విమానంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే పెద్ద సంఖ్యలో ఫైర్, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో ఐదుగురు గాయపడ్డారు.

## వైభవంగా తెలంగాణ గంగ తెప్పోత్సవం

ఖైరతాబాద్, : తెలంగాణ గంగపుత్రుల గంగ తెప్పోత్సవం కనులపండువగా జరిగింది. ఖైరతాబాద్ ఏడుగుళ్ల నుంచిహుస్సేన్‌సాగర్ గంగమ్మ దేవాలయం వరకు పోతరాజులు, జోగినీల వీరంగాలు, సాంప్రదాయ వల పందిర్లు, బోనాలతో శోభాయాత్ర సాగింది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శోభాయాత్రను ప్రారంభించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, నవీన్ యాదవ్, తదితరులు పాల్గొని గంగపుత్రులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఐమాక్స్ పక్కనున్న హెచ్‌ఎండిఏ గ్రౌండ్స్‌లో గంగపుత్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంగ తెప్పోత్సవం అధ్యక్షుడు మల్కు మహేందర్‌బాబు మాట్లాడుతూ గంగ తెప్పోత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని కోరారు.

# ప్లాస్టిక్కే పెనుభూతం.. 'నేపాల్' గుర్తు చేస్తోంది



వాడి పారేసే ప్లాస్టిక్ బాటిళ్లు.. తాగి పారేసే.. వాటర్ ప్యాకెట్లు.. ఇవన్నీమనకు చాలా తేలిక!. చాలా సులువు కూడా!. ఇక , ఒకప్పుడు కుటుంబంలోని వారు ఏ పనిపై బయటకు వచ్చినా.. చేతిలో సంచీని మాత్రం వదిలి పెట్టేవారు కాదు. ఎందుకంటే.. ఏం తీసుకురావాలన్నా.. సంచీలు కావాలి కాబట్టి!. కానీ, ఇప్పుడు షాపింగు కోసమే బయటకు వచ్చినా. .. వెచ్చాల కోసం.. ఇంటి నుంచి బయలు దేరినా.. ఒక్కరు కూడా సంచితీసుకుని బయటకు రావాలన్న స్పృహను కనబరచలేకపోతున్నారు. దీనికి కారణం.. ఆ కొట్టువాడే ప్లాస్టిక్ సంచీ ఇస్తాడన్న భరోసా!!. ఈ ప్లాస్టిక్కే పెనుముప్పుగా మారుతోంది. ప్రకృతికి శాపంగా కూడా.. పరిణమిస్తోంది. తాజాగా నేపాల్‌లో సంభవిం చిన ప్రకృతి విలయం.. వేలాది మంది ప్రాణాలను బలితీసుకుంది. అదేసమయంలో మరిన్ని వేల మందిని నిరా శ్రయులను చేసింది. కన్నుమూసి తెరిచే లోగా.. విరుచుకుపడ్డ వరద.. ప్రజలను అతలాకుతలం చేసింది. ఫలితం గా నిలువ నీడ కోసం.. ఏళ్ల తరబడి కష్టించి దాచుకున్న సొమ్ము కోసం.. ప్రజలు పడుతున్న ఆవేదనకు అంతులే కుండా పోయింది. ప్రభుత్వాలు సాయం చేస్తున్నా.. అది ఏమూలకు! అనే ప్రశ్న కూడా వస్తోంది. ఇక్కడ ఓ సందేహం వస్తుంది.. నేపాల్‌లో సంభవించిన వరదలకు.. ప్లాస్టిక్‌కు మధ్య లింక్ ఏంటి? అని. ఇదే విష యాన్ని తాజాగా ప్రపంచ విపత్తు, పర్యావరణ విభాగం నిశితంగా వివరించింది. వరదలు రావడానికి కారణం భూమి వేడెక్కిపోవడమట!. భూములు వేడెక్కిన కారణంగా.. హిమాలయాలు కరిగిపోయి.. ఆ నీరు వరద రూపంలో ముంచుకు వస్తోందన్నది ప్రపంచ సంస్థ చేసిన హెచ్చరిక. ప్లాస్టిక్ కారకాలు.. భూమిలో కరిగిపోకపోవడంతో నేల తల్లి నిలువెల్లా మండిపోతోందని చెబుతున్నారు. ఉదాహరణకు.. ఒక వ్యక్తి ఏదైనా తిన్నాక.. అది జీర్ణంకాకపోతే.. ఎలా అయితే గ్యాస్ ఫామై.. కడుపు ఉబ్బిపోతుందో.. అలానే భూమి తల్లి కూడా.. ప్లాస్టిక్‌ను జీర్ణించుకోలేక.. ఇబ్బందిపడుతుందని వివరించారు. దీనికితోడు.. కరువవు తున్న పచ్చదనం కూడా.. కడలికి శాపంగా మారుతోంది. తద్వారా.. సముద్రాలు ఉప్పొంగుతున్నాయి. ఇలా జరిగే.. నేపాల్ అతలాకుతలం అయిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని.. చెట్లను పెంచాలని సూచిస్తున్నారు. హిమాలయాలకు చేరువగా ఉన్న దేశాల్లో భారత్ కూడా ఉంది. మరి మనమూ కొన్ని జాగ్రత్తలు ఇప్పటికైనా తీసుకుందామా? లేక.. నేపాల్ మాదిరి సంక్షోభం వచ్చే వరకు వేచి చూద్దామా? అనేది మన చేతుల్లోనే ఉంది!.

## అడగడానికి ఏం లేదు.. చంద్రబాబు చేసేశారు!




ఇదేదో సినిమా డైలాగు కాదు. నిజమే!. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న పలు కీలక సమస్యలకు సీఎం చంద్రబాబు పరిష్కారం చూపించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12వ పే-రివిజన్ కమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న 4 డీఏల్లో 2 డీఏల విడుదలకు అంగీకరించారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన పెండింగ్ అంశాలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ూశ్రీంశీ =ఖుఃస - నదిని శుభ్రం చేశాడు.. విదేశీ ఉద్యోగం పొందాడు.. ఏకంగా నెదర్లాండ్ ఆహ్వానం గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందుల ను సీఎం వారికి వివరించారు. రాష్ట్ర ఆదాయ-వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందు ఉంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.... ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకరించారు. అలాగే 1-7-2024, 1-1-2025లకు చెందిన రెండు డీఏల విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ రెండు డీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించనున్నారు. ఇక 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవులను వచ్చే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాలో వేయడానికి అంగీకరించారు. ఇక పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి ఇచ్చేందుకు నిర్ణయించారు. దీనిలో భాగంగా 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింప చేయనున్నారు. ఇక ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్ట్రీమ్ లైన్ చేస్తూ వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు చెల్లింపులు జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఏటా రూ.2,880 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు కానుంది. అయినప్పటికీ.. చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. దీంతో ఆయన చెప్పడానికి ఏమీ లేకుండా.. ఉ ద్యోగులు అడగానికి కూడా లేకుండా చేసేసినట్టు అయింది.

## పంజాబ్ లో మూడు ముక్కలాటేనా ?



పంజాబ్ లో శాసనసభ ఎన్నికలకు ఆరు నెలల ముందే రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా సవరణలో అక్కడ ఓటర్ల సంఖ్య 9 శాతం తగ్గింది. మొత్తంగా 20.66 లక్షల పేర్లు ఓటరు జాబితా నుండి తొలగించబడ్డాయి. శాసనసభ ఎన్నికలకు ఏడాది ముందు గత మే లో అక్కడ జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 1977 వార్డులకు గాను 958 వార్డులు గెలుచుకుని అధికార ఆప్ ఉత్సాహంగా ఉంది. 397 స్థానాలలో కాంగ్రెస్, 192 స్తానాలలో అకాలీదళ్, 172 స్థానాలలో బీజేపీ విజయం సాధించాయి. ూశ్రీంశీ =ఖుఃస - నదిని శుభ్రం చేశాడు.. విదేశీ ఉద్యోగం పొందాడు.. ఏకంగా నెదర్లాండ్ ఆహ్వానం ఈ ఎన్నికలను ప్రభుత్వ పనితీరుగా ఆప్ భావిస్తుంది. అయితే ఇది అధికార యంత్రాంగం దుర్వినియోగం అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. 2024 లోక్ సభ ఎన్నికల్లో 18.5 శాతం ఓట్లు సాధించిన బీజేపీ ఈ ఎన్నికల్లో పంజాబ్ లో ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో మొత్తం 117 స్థానాలలో పోటీ చేస్తానని ప్రకటించింది. అకాలీదళ్ తో పొత్తు ఉంటుందని భావిస్తున్నా, బీజేపీ అధిక స్థానాలు కావాలని పట్టుబట్టడం ప్రతిబంధకంగా మారుతుంది. ఇక్క ఈ సారి పోటీ ప్రధానంగా ఆప్ - కాంగ్రెస్ - బీజేపీల మధ్య కొనసాగే అవకాశం కనిపిస్తుంది. అయితే 2022లో 3 స్థానాలకు పరిమితం అయిన అకాళీదల్ సుఖ్ బీర్ సింగ్ బాదల్ నాయకత్వంలో పంథిక్ బేస్ కోసం ప్రయత్నాలు చేస్తుంది. రాష్ట్ర వ్యాప్త ర్యాలీలతో గ్రామీణ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. గత ఎన్నికల్లో 92 స్థానాలు గెలిచిన ఆప్ కు ఐదేళ్ల పాలనపై వచ్చే ప్రభుత్వ వ్యతిరేకత, డ్రగ్స్ సమస్యలు, రుణాలు, ఆర్థిక సంక్షోభం, ఏడు మంది రాజ్యసభ సభ్యులు బీజేపీలో చేరడం, మతపరమైన విమర్శలు ప్రతిబంధకాలుగా నిలిచాయి. స్థానిక ఎన్నికల్లో బలం కనిపించినా, శాసనసభ ఎన్నికల్లో అది కొనసాగుతుందా ? అన్న అనుమానాలు ఉన్నాయి. డబల్ ఇంజన్ ప్రభుత్వమే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ తరపున కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఇతర నేతలు పర్యటనలతో పంజాబ్ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఫార్మ్ లాస్ వారసత్వం, గ్రామీణ సిక్కులలో నమ్మకలోపం, పంజాబ్ లో మెజారిటీ హిందువులు లేకపోవడం బీజేపీకి సవాళ్లుగా మారాయి. 2022 ఎన్నికల్లో 18 స్థానాలకు పరిమితం అయిన కాంగ్రెస్ ప్రధానంగా అంతర్గత కలహాలను ఎదుర్కొంటుంది. రాష్ట్ర అధ్యక్షుడు అమరీందర్ సింగ్ ను కొనసాగించాలని నిర్ణయించడం, మాజీ సీఎం చరణ్ జీత్ సింగ్ చన్నీని ఎన్నికల క్యాంపెయినింగ్ కమిటీ చైర్మన్ గా నియమించడం అంతర్గత కలహాలకు దారి తీసింది. బహుళ నాయకత్వాలు ఇక్కడ సమస్యగా మారాయి. మొత్తంగా ఆప్ బలంగా ఉన్నా కొన్ని వత్తిళ్లలో ఉంది. అంతర్గత సమస్యలతో కాంగ్రెస్ కష్టపడుతున్నది. అకాళీదల్ పోయిన వైభవాన్నితిరిగి పునరుద్ధరించుకోవాలనే ప్రయత్నాల్లో ఉంది. బీజేపీ దూకుడుగా విస్తరించాలనే చూస్తున్నది. అయితే పంథిక్ ఓట్లు, ప్రభుత్వ వ్యతిరేకత ఎలా మారుతాయి అన్నదాన్ని బట్టి ఫలితాల మీద ఆధారపడి ఉంటుంది.

## హెచ్-1బీ సంక్షోభం.. అమెరికాను వీడుతున్న భారతీయ కుటుంబాలు!




ఒకప్పుడు "అమెరికా వెళ్తున్నాం బాబాయ్" అంటే బంధువుల కళ్లల్లో అసూయ... పొరుగువారి గుండెల్లో విస్మయం కనిపించేవి. డాలర్ల వర్షంలో తడిసి ముద్దయిపోవచ్చని.. పిల్లలకు పింక్ కార్డ్.. చేతికి గ్రీన్ కార్డ్ వచ్చేశాయని పండగ చేసుకునేవారు. కానీ కట్ చేస్తే.. ఇప్పుడు ఆ "అమెరికన్ డ్రీమ్" కాస్తా.. "హోమ్ లోన్ ప్లస్ హెచ్-1బీ" అనే నైట్ మేర్‌గా మారిపోయింది. ఉద్యోగ భద్రత అనేది టెక్ రంగానికి దిష్టిచుక్కలా మారిపోవడంతో మన డల్లాస్, ఇర్వింగ్ అంకుల్స్ పరిస్థితి 'అటు ఉద్యోగం లేక.. ఇటు ఇల్లు అమ్మలేక' త్రిశంకు స్వర్గాన్ని తలపిస్తోంది. పదేళ్లు కష్టపడి సంపాదించిన డబ్బుతో "సెలినా, మెలిస్సా" ప్రాంతాల్లో రాజభవనాల్లాంటి ఇళ్లు కొంటే.. ఇప్పుడు ఆ ఇళ్ల విలువల కంటే బ్యాంకు మార్టేజ్ బకాయిలే భారీగా దర్శనమిస్తున్నాయి. దీనికే అమెరికన్లు ముద్దుగా 'అండర్‌వాటర్ మార్ట్‌గేజ్' అని పేరు పెట్టారు. అంటే నీటిలో మునిగిపోతున్నామని అర్థం.. ఐదు లక్షల డాలర్ల ఇల్లు కొంటే ఇప్పుడు దాని రేటు నాలుగు లక్షలకు పడిపోయింది. ఇల్లు అమ్మాలన్నా జేబులోంచి మరో లక్ష డాలర్లు తీసి బ్యాంకు ముఖాన కొట్టాలి. ఉద్యోగం పోయిన 60 రోజుల్లో కొత్త ఉ ద్యోగం వెతుక్కోవాలో.. లేక ఈ మార్ట్‌గేజ్ గోల తేల్చుకోవాలో తెలియక మనవాళ్లు తలలు పట్టుకుంటున్నారు. ఇక వీసా నిబంధనల సంగతి సరేసరి. 60 రోజుల గ్రేస్ పీరియడ్ అంటే ఏదో రోడ్‌సైడ్ టిఫిన్ సెంటర్‌లో దోశ తిన్నంత వేగంగా కరిగిపోతోంది. ఈ అనిశ్చితి, గ్రీన్ కార్డ్ కోసం దశాబ్దాల తరబడి చేసే నిరీక్షణ, నెలకు చెల్లించాల్సిన ప్రాపర్టీ ట్యాక్స్‌ల వాతలు భరించలేక... చాలామంది "చాలు మహాప్రభో ఈ డాలర్ల గోల" అని సైలెంట్‌గా సర్దుకుని స్వదేశానికి యూ-టర్న్ తీసుకుంటున్నారు. ఫ్లైట్ ఎక్కి హైదరాబాదో, బెంగళూరో వస్తున్న కుటుంబాలు ఇప్పుడు "అక్కడి కంటే ఇక్కడే పీస్ ఆఫ్ మైండ్ ఉందబ్బా" అని కవర్ చేసుకుంటున్నా లోలోపల మాత్రం అమెరికన్ డ్రీమ్ ఇచ్చిన షాక్ నుంచి తేరుకోవడానికి కాస్త సమయం పట్టేలానే ఉంది. మొత్తానికి 'డాలర్ డ్రీమ్స్' చూపిస్తూ అమెరికా ఇచ్చిన గిఫ్ట్.. ఇప్పుడు 'దేశం కాని దేశంలో రీసేల్ లేని ఇల్లు' అని తేలిపోయింది.

## కూటమిలో పవన్ కృష్ణ సారథ్యం.. అక్కడ కీ రోల్...!



ఆంధ్రప్రదేశ్‌లో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలను ఉమ్మడిగా ముందుకు తీసుకురావడంలోను, భారీ విజయం దక్కించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలోనూ కీలక పాత్ర పోషించిన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అత్యంత కీలక పాత్ర పోషించనున్నారన్నది కూటమిలో జరుగుతున్న చర్చ. గత అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన 100% విజయభేరి ఇచ్చిన ఉత్సాహంతో, కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నారు. ూశ్రీంశీ =ఖుఃస - నదిని శుభ్రం చేశాడు.. విదేశీ ఉద్యోగం పొందాడు.. ఏకంగా నెదర్లాండ్ ఆహ్వానం ఈ నేపథ్యంలో జనసేన పార్టీ స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. స్థానిక సమరంలో పవన్ కళ్యాణ్ కీలకం కావడానికి ప్రధాన కారణాలు చాలానే ఉన్నాయి. స్థానిక ఎన్నికలకు ఆయువు పట్టు వంటి.. గ్రామీణ అభివృద్ధి - పంచాయతీ రాజ్ పోర్ట్‌ఫోలియోపై ఆయన ప్రధానంగా దృష్టి పెట్టారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా ఉన్నారు. ఉపాధి హామీ నిధుల విడుదల, గ్రామాల్లో పనుల నిర్వహణ, ఇటివల నిర్వహించిన చారిత్రాత్మక గ్రామ సభలు ఆయనకు గ్రామీణ ఓటర్లలో, ముఖ్యంగా తటస్థులలో భారీ క్రేజ్‌ను తెచ్చిపెట్టాయి. కూటమి సమన్వయం విషయానికి వస్తే.. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమిగా ఈ ఎన్నికల్లోనూ కలిసి పోటీ చేసే అవకాశం ఉ ంది. సీట్ల సర్దుబాటు, క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య సమన్వయం కుదర్చడంలో పవన్ కళ్యాణ్ నిర్ణయాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మహిళలు, యువత మద్దతును కూడ గట్టడంలోనూ కీలక రోల్ పోషిస్తున్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలుపై దృష్టి పెట్టడం, పవన్ కళ్యాణ్ క్లీన్ పాలిటిక్స్ ఇమేజ్ మహిళా, యువ ఓటర్లను జనసేన వైపు ఆకర్షిస్తున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న మొదటి స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో, క్షేత్రస్థాయిలో పట్టు నిలుపుకోవడానికి పవన్ కళ్యాణ్ వ్యూహాలు ఇటు జనసేన పార్టీకి అటు కూటమికి దిక్సూచిలా మారనున్నాయి. మొత్తంగా గత సార్వత్రిక ఎన్నికల సమయంలో అనుకూలంగా మారిన ఆయన వ్యూహాలు ఇప్పుడు కూడా సానుకూలంగానే మారనున్నాయని అంటున్నారు. ఈ పరిణామం కూటమికి మరింత బలం చేకూరుస్తుందని అంటున్నారు.

## భారత్ తన అవసరాల కోసమే.. మా చమురు కొంటోంది: రష్యా

రష్యా నుంచి భారత్ చమురును కొనుగోలు చేయడం వెనుక ఉన్న ఉద్దేశం కేవలం తన సొంత దేశ ఇంధన భద్రత, జాతీయ ప్రయోజనాలు మాత్రమేనని, రష్యాకు ఆర్థికంగా సహాయం చేయడం కాదని భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ (ణవఅఱం ూశ్రీఱజూశీజ) అన్నారు. పాశ్చాత్య దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై అదనపు టారిఫ్‌లు, తీవ్రమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ తన 140 కోట్ల జనాభా ఇంధన అవసరాలు, దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే రష్యా చమురును కొనుగోలు చేస్తోంది తప్ప ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు మద్దతుగా కాదని అలిపోవ్ పేర్కొన్నారు. నాణ్యమైన లేదా తక్కువ ధరకే చమురు అందించే మెరుగైన ప్రత్యామ్నాయ ఒప్పందాలను భారత్‌కు అందించలేక, అమెరికా, పాశ్చాత్య దేశాలు ఆంక్షల పేరుతో ఒత్తిడి తంత్రాలు ఉపయోగిస్తున్నాయని విమర్శించారు. భారతదేశానికి ఎంత పరిమాణంలో చమురు అవసరమైతే అంత సరఫరా చేయడానికి రష్యా సిద్ధంగా ఉ ందన్నారు. భారత్ తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోగలదని రష్యా విశ్వసిస్తోందని ఆయన తేల్చి చెప్పారు.

# గత వైసిపి ప్రభుత్వం మీ భూమి హక్కులను హరించింది

## మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం సెప్టెంబరు 6 జీఎస్బీ వార్త : కృష్ణునిపాలెంలో ఎమ్మెల్యే జ్యోతుల చేతుల మీదుగా పట్టాదాస్ పాస్ పుస్తకాలు పంపిణ. గత వైసిపి ప్రభుత్వం మీ భూమి హక్కులను హరించిందని, కూటమి ప్రభుత్వం ద్వారా మీ బొమ్మలకు రక్షణ కల్పించామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కృష్ణునిపాలెం సచివాలయం వద్ద రైతులకు పట్టాదారు పాస్ పుస్తకలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సొంత భూమిపై జగన్ రాళ్లు వేసాడని, మీ పాస్పుక్కులపై జగన్ ఫోటో ముద్రించి రెవెన్యూ వ్యవస్థను అపహాస్యం చేశాడని ఎమ్మెల్యే జ్యోతులు అన్నారు. కృష్ణునిపాలెం గ్రామంలో 949 పాస్ పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కూటమిపారంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో పారదర్శకంగా పాలన అందిస్తున్నారని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు (బాబు), గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, మారిశెట్టి భద్రం, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర,క్లస్టర్ ఇంచార్జ్ బద్దిరెడ్డి బాబి, పురంశెట్టి శివాజీ, మండల ప్రధాన కార్యదర్శి గునుపే భరత్, నల్లమిల్లి కోటిరెడ్డి,మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ మండిగ గంగాధర్, రాజు చెరువు చైర్మన్ మండిగ బాలాజీ, మలిరెడ్డి శ్రీకృష్ణ, బోలకొండ రాజారెడ్డి, అమర దొర,మండల టిడిపి మీడియా కోఆర్డినేటర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొంగరపు రాజు, గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు అల్లాడ అరుణ, గుండా శివ ప్రసాద్, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిబ్బ నాగమణి శ్రీను, ఈదల బాబి,తుర్రం చెల్లన్నదొర తదితరులు పాల్గొన్నారు.

# జి.కొత్తపల్లి ఆదర్శ విద్యాసంస్థలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




గోకవరం, సెప్టెంబర్ 6 జి ఎస్ బి వార్త : జి.కొత్తపల్లిలోని ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మరియు ఆదర్శ పబ్లిక్ ఢ హై స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ శ్రీ కనకరాజు గారు, డైరెక్టర్ డా. హారిక గారు హాజరయ్యారు. గత రెండు రోజులుగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల కోసం వివిధ ఆటలు, పోటీలు నిర్వహించి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కనకరాజు గారు మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరంలో ఆదర్శ విద్యాసంస్థలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు 94% ఉత్తీర్ణత, బి.ఫార్మసీ 4వ సంవత్సరం, ఫార్మా-డి 4వ, 3వ, 2వ సంవత్సర విద్యార్థులు 100% ఉత్తీర్ణత, బి.ఫార్మసీ 3వ సంవత్సరం 94%, డి.ఫార్మసీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని, ఈ విజయాలకు అధ్యాపక బృందం కృషే ముఖ్య కారణమని కొనియాడారు. డైరెక్టర్ డా. హారిక గారు మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి పౌరులని, ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు అధ్యాపక బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శ్రీ సత్యనారాయణ గారు, ప్రిన్సిపల్ డా. త్రినాథరావు గారు, వైస్ ప్రిన్సిపల్ డా. సుజిని గారు, కో-ఆర్డినేటర్ శ్రీ శ్రీనివాస్ గారు, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామ ప్రజలను మోసం చేసిన RWS అధికారులు



గోకవరంసెప్టెంబర్ 6జి ఎస్ బి వార్త గోకవరం మండలంలోని గోకవరం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతి లో పంచాయతీ కి ఇంటిపన్ను కట్టిన ప్రతి ఇంటికి కుళాయి వేసినట్లు 2023 సంవత్సరం లో ఆన్లైన్ లో చూపి కొత్తపల్లి గ్రామమును హార్ గర్ జల గర్ గా ప్రకటించినారు. కానీ గ్రామములో అనేక ఇళ్లకు నీటిసౌకర్యము లేదు. ఇంటి కుళాయి లు లేవు. 05-09-2026 తేదీన అనేక మంది మా ఇంటికి ఇంటింటికి కుళాయి పథకము లో కుళాయి వేయలేదని PGRS లో ఫిర్యాదు చేయడం జరిగినది. కుళాయి లు వేయకుండానే వేసినట్లు రికార్డులో చూపిన అధికారులు నిర్లక్ష్యం పైన చర్యలు తీసుకోవాలి.. నున్నం రాంబాబు జనరల్ సెక్రటరీ కాకినాడ జిల్లా వైస్సార్సీపీ RTI వింగ్

# సత్యదేవుని ప్రసాదం తయారీ సామర్థ్యం పెంపుకు ప్రత్యేక ప్రణాళిక

## భూతాధి విభాగం పరిశీలించిన ఈఓ, చీఫ్ ఇంజనీర్

అన్నవరం, (జి ఎస్ బి వార్త), సెప్టెంబర్ - 6 : సత్యదేవుని ప్రసాదం తయారీ సామర్థ్యం పెంపుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నారు. రానున్న పవిత్ర కార్తీక మాసం మరియు గోదావరి పుష్కరాల సందర్భముగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానానికి భక్తుల రాక విశేషంగా పెరిగే అవకాశం ఉండటంతో, స్వామివారి ప్రసాదం తయారీని భారీగా పెంచేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఆదివారం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు, దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ శేఖర్ దేవస్థానం కొండపైగల "భూతాది" (ప్రసాదం తయారీ విభాగం) విభాగాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. భక్తుల రద్దీకి తగ్గట్లు ప్రసాదం కొరత రాకుండా ఉండేందుకు గాను, వంటశాల నందు "పొయ్యిల సంఖ్య" పెంపుదల, ఆధునీకరణ మరియు తయారీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే విషయమై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. ఈసందర్భంగా భూతాధి భవనాన్ని అధికారులంతా పరిశీలించి, ప్లాన్ రూపొందించారు. భవనానికి ఇరువైపులా గల ఖాళీ ప్రదేశాన్ని రేకుల షెడ్డుతో విస్తరించి,అదనంగా ప్రసాదం ప్రాకింగ్ కు అనుగుణంగా రూపొందించనున్నారు. రత్నగిరికి అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు అవసరమైన రీతిలో, మరింత నాణ్యతతో స్వామివారి ప్రసాదం అందివ్వడమే లక్ష్యంగా దేవస్థానం ఈఓ చక్రధరరావు చర్యలు చేపట్టుచున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ శేఖర్,కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు, ట్రస్ట్ బోర్డు మెంబర్లు, ప్రసాదం విభాగం భవనదాత మట్టే సత్యప్రసాద్, ఎం.ఎస్ రెడ్డి, ఇంజనీరింగ్ ఈఈ రామకృష్ణ , భూతాది పర్యవేక్షణ అధికారి జాజిమొగ్గల రామకృష్ణ, తదితర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు గా రామకృష్ణ ఏకగ్రీవం



కాకినాడ, సెప్టెంబర్ 6 (జిఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికయింది అధ్యక్షుడిగా ను రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కాకినాడలోని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్లో జరిగిన సమావేశంలో హాజరైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామకృష్ణతోపాటు ఉపాధ్యక్షులుగా పేకేటి నాగేశ్వరరావు, కొయ్య శ్రీనుబాబు, సంయుక్త కార్యదర్శిగా కొత్త బైరవకృష్ణ, కోశాధికారిగా పెద్దిరెడ్డి రామాంజనేయ (బాబి)తో కూడిన కార్యవర్గాన్ని సుమారు 123 మంది సభ్యుల హాజరై ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థకు పంపిణీ చేసే బియ్యాన్ని జిల్లా నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అవడం ఆనందంగా ఉందన్నారు. కాకినాడ పోర్టులో ఎటువంటి అక్రమాలు జరగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుందన్నారు. ఒకరిద్దరు చేస్తున్న తప్పుల వల్ల అసోసియేషన్లోని మిల్లర్ల పైన తప్పుడు సంకేతం వెళ్తుందన్నారు. పోర్టులో బొండం బియ్యం, పచ్చి నూకలు మాత్రమే మాత్రమే ఎగుమతి జరుగుతున్నాయని చెప్పారు. మిల్లర్ల సంక్షేమానికి తన వంతు ఎనలేని కృషి చేస్తానని రామకృష్ణ చెప్పారు. ఈ సందర్భంగా రామకృష్ణను పలువురు మిల్లర్లు అభినందలు తెలిపి శాలువాలతో సత్కరించారు.

# ఏపీ రెవిన్యూ అసోసియేషన్ కాకినాడ నూతన కార్యవర్గం

## అధ్యక్షులు గా చంద్రశేఖర రెడ్డి,



కాకినాడ(జిఎస్ బి వార్త) : ఏపీ రెవిన్యూ అసోసియేషన్ కాకినాడ జిల్లా నూతన కార్యవర్గశీ ఎన్నికల ఆదివారం కాకినాడ రెవెన్యూ అసోసియేషన్ (ముద్దాడ రవిచంద్ర రెవెన్యూ భవనంలో) జరిగింది. అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు పితాని త్రినాథరావు పర్యవేక్షణలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా సామర్లకోట మండల తహశీల్దార్ కె చంద్రశేఖర రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా డి కృష్ణ, ఉపాధ్యక్షులుగా జేవీఆర్ రమేష్, కె సాయి కిరణ్, కెవిస్వీ సుబ్బారావు, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎన్ చందన, కార్యదర్శిగా ఎస్ రామమోహన్, నిర్వాహక కార్యదర్శిగా ఎమ్టీఆర్ ప్రసాద్, క్రీడా విభాగ కార్యదర్శి డిఆర్కే రాజు, జాయింట్ సెక్రటరీలుగా డి దుర్గా ప్రసాద్, వి గోపి, వై యమునా సత్య నాగినీ దేవి, ఎస్ చిన పాపారావు, కోశాధికారిగా కె వీరబాబు, ఈసీ మెంబర్స్ పి సుబ్బారావు, పి సత్య శ్రీకాంత్, ఎస్ఆర్ఆర్ చంద్రశేఖర్, ఐవి రఘు తేజ, వి మనోహర్ రాజులు ఎంపికయ్యారు. నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పూర్వ అధ్యక్షుడు పితాని త్రినాథరావు మాట్లాడుతూ అసోసియేషన్ ఉద్యోగులకు అండగా, ఉపయోగ పడేలా ఉండాలని, ఉద్యోగి కష్టంలో ఉన్నప్పుడే అసోసియేషన్ అవసరం ఉంటుందన్నారు తాను దాదాపు 20 సంవత్సరాలు అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. అసోసియేషన్ భవనం నిర్మాణం, ఆర్థికంగా బలోపేతానికి చాలా కష్టపడాల్సి వచ్చిందన్నారు. సాంబమూర్తి నగర్లో రెవిన్యూ స్థలం ఆక్రమణలకు సిద్ధంగా ఉందని దానిని కాపాడుకోవాలన్నారు. అందరూ సోదరులుగా నిబంధనలు పాటిస్తూ పనిచేయాలని సూచించారు. అసోసియేషన్కు ఉన్న ఆస్తులు కాపాడాలని, సంఘానికి సేవ చేసే వారిని మరవకుండా వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించుకోవద్దని హితవు పలికారు. జెఎసి మాజీ చైర్మన్ బూరిగ ఆశీర్వాదం తదితరులు ప్రసంగించారు. అందరి సహకారంతో అసోసియేషన్ కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహిస్తామని నూతన కార్యవర్గం హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఎన్నికలకు విఎస్ దివాకర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

# తలుపులమ్మ లోవలో డ్రోన్ కెమెరాలతో పోలీసుల నిఘా





అన్నవరం (జిఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఆదేశాల మేరకు తలుపులమ్మ లోవ ప్రాంతంలో తుని రూరల్ పోలీసులు ఆదివారం డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

తలుపులమ్మ లోవకు వచ్చే భక్తులు, పర్యాటకుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రదేశాలు, ఆలయ పరిసరాలు, రద్దీ ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా కొనసాగించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతూ, ప్రజల భద్రతకు పోలీసులు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, రద్దీ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయిల్ 112 కి సమాచారం అందించాలని సూచించారు.

# సత్యదేవుని సన్నిధిలో హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్



అన్నవరం, (జి ఎస్ బి వార్త),సెప్టెంబర్ - 6. : శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధికి హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ సీతారామమూర్తి ఆదివారం విచ్చేసారు. రత్నగిరిపై ఆయనకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆస్థాన వేధ పండితులు వీరికి ఆశీర్వచనం గావించి వేధాశీస్సులు అందజేశారు. దేవస్థానం అధికారులు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం, ఫొటో అందజేశారు. ఈసందర్భంగా సీతారామమూర్తిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు రత్నగిరిపై గల అతిధిగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి ఎల్ గోపీనాథ్, కోర్టు అధికారులు పాల్గొన్నారు.

# 9న సీఎం చంద్రబాబు కోనసీమ పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



అంబాజీపేట:(జిఎస్ బి వార్త) : ఈ నెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం పరిశీలించారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్, గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలిసి సీఎం పర్యటించే ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంతో పాటు పార్టీ కేడర్ సమావేశంలో పాల్గొననున్న నేపథ్యంలో సభ ప్రాంగణం, హెలీప్యాడ్, భద్రతా ఏర్పాట్లు, రాకపోకల మార్గాలను మంత్రి పరిశీలించారు. అనంతరం పి.గన్నవరం నియోజకవర్గంలోని అంబాజీపేటలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో సమావేశమై పర్యటన విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ నెల 9న ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామంలో రూ.72 కోట్లతో చేపట్టనున్న లొల్లా లాకుల ఆధునీకరణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించనున్నట్లు తెలిపారు. అలాగే రైతులకు రాజా ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ పర్యటనను ప్రజలందరూ భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేలు, అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హరిత కాకినాడ నిర్మాణం లోఆల్ ఈజ్ వెల్' సభ్యులు



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ కొండయ్య పాలెం బ్రిడ్జ్ వద్ద ఉన్న మెహర్ నగర్ పార్క్ లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ రోజు 'ఆల్ ఈజ్ వెల్' సభ్యుల చే మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 54 మొక్కలు నాటడం జరిగింది. ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు కిషోర్ కుమార్ మాట్లాడుతూ "మన కాకినాడ శాసనసభ్యులు కొండబాబు గారి ఆలోచన మేరకు మెహర్ నగర్ పార్క్‌ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని, పర్యావరణ పరిరక్షణ అనేది మన భవిష్యత్తు తరాలకు అందించే అతిపెద్ద కానుక అని, పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పుల వల్ల భూమి తీవ్ర ప్రమాదంలో పడిందని, ఈ దిశగా ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయడం ఎంతో అత్యవసరం అని అన్నారు. ?మా సభ్యుల సేవలు కాకినాడను పచ్చని, ఆహ్లాదకరమైన మరియు ఆరోగ్యకరమైన నగరంగా మార్చడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోందని అన్నారు. ఆల్ ఈజ్ వెల్ సభ్యులు, దంత వైద్య నిపుణులు డా అద్దాల సత్యనారాయణ మాట్లాడుతూ "మనం చేపట్టవలసిన ముఖ్యమైన పరిరక్షణ చర్యలు, మొక్కలు నాటడం,(వృక్షోరక్షతి రక్షితః),ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించి, వాటి స్థానంలో గుడ్డ సంచులు, స్టీల్ లేదా గాజు పాత్రలను ఉపయోగించడం ,అనవసరంగా విద్యుత్, నీటిని వృథా చేయకుండా ఉండటం, చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి ,పునర్వినియోగానికి అవకాశం ఉన్న వస్తువులను మళ్లీ ఉపయోగించడం, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించడం, పర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వం లేదా ఎవరో ఒకరి బాధ్యత కాదని, సమాజంలోని ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని అన్నారు. విద్యార్థులు, యువతలో పర్యావరణ స్పృహ పెంచేందుకు వాకథాన్‌లు, పర్యావరణ అవగాహన సదస్సులు నిర్వహిస్తూ గ్రీన్ కాకినాడ కల నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఈజ్ వెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ రాజకుమార్, కార్యదర్శి శ్రీ టి.వి. వి . ఎస్. ఎన్ రెడ్డి, డాక్టర్ రవివర్మ ,విక్రమ్ , శ్రీ రాజేంద్ర, శ్రీ శ్రీనివాసు , శ్రీ వెంకటనారాయణ, సీనియర్ సిటిజన్లు శ్రీ కరి నాగభూషణం , శ్రీ కృష్ణారావు , శ్రీ స్వామి తదితరులు పాల్గొన్నారు. సుమారు 30 మంది జెన్ గ్రీన్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సేవలు అందించారు.

# ఓజుబందలో అక్రమమైనింగ్



రంపచోడవరం సెప్టెంబర్ 6 జి ఎస్ బి వార్త : రంపచోడవరం ఏజెన్సీ ఓజు బం ద అనే గ్రామంలో అక్రమ మైనిశీగ్ చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు . పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో 100 గ్రామంలో రాత్రి పగలు లేకుండా క్వారీల నుంచి లారీలతో రాజమండ్రి తరలి వెళ్తుంది అన్నారు అక్రమ మైనింగ్ బ్లాస్టింగ్ చేయడం వల్ల గ్రామంలోని ఇల్లు రోడ్లు పొలాలు ధ్వ శీసుమవుతున్నాయని కావున తక్షణమే అక్రమమైని వోగ్ ఆపాలని గ్రామస్తులుకోరుతున్నారు

# అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే వేగుళ్ళ ఆర్థిక సాయం

మండపేట (జిఎస్ బి వార్త) : మండపేట మండలం ఏడిద గ్రామంలో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఏడిద గ్రామం నుంచి సంఘమేశ్వరం వెళ్లే మార్గంలోని నివాస ప్రాంతంలో పరదక్షిణ పోచమ్మ, పరదక్షిణ చిన్నారిలకు చెందిన రెండు తాటాకు ఇళ్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుని వారిని ఓదార్చారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం బాధితులను ఆదుకునేందుకు కూటమి నాయకులు సమకూర్చిన రూ.30 వేల ఆర్థిక సాయంతో పాటు 40 కిలోల బియ్యాన్ని, ఎమ్మెల్యే వేగుళ్ళ అందించిన రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గణపతి నవరాత్రుల నిర్వహణకు రాట ముహూర్తం



కాకినాడ, సెప్టెంబర్ 6(జిఎస్ బి వార్త): కాకినాడ స్థానిక ప్రతాప్‌నగర్ బోర్డు వద్ద ప్రతి ఏడాది నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాలను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు ఆదివారం రాట ముహూర్తం నిర్వహించారు. 41వ డివిజన్ ప్రజలతో కలిసి పోలవరపు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సివిల్ సప్లై డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య ముఖ్యఅతిథిగా హాజరై రాట ముహూర్తం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, తన చిన్నతనం నుంచి ప్రతాప్‌నగర్ బోర్డు వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ఈ ఏడాది 41వ డివిజన్ ప్రజల సహకారంతో మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బుదిరెడ్డి రాజు (డిస్కో రాజు), జొన్నాడ వెంకటరమణ, వాసిరెడ్డి సత్యకుమార్, విద్యాసాగర్, కోకా సత్తిబాబు, పళ్ళ శ్రీనివాస్, గుడిమెట్ల స్వామి, కాకర ధనలక్ష్మి, చింతల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టింటికి వచ్చిన గ్రామ దేవత గోగులమ్మ



పెదపూడి(జి ఎస్ బి వార్త) పెదపూడి మండలం గొల్లల మామిడాడ శివారు లక్ష్మీ నరసాపురంలో గోగులమ్మ తల్లి పుట్టింటికి తీసుకువచ్చే జాతర మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ఆలయకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. గరగ నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి పుట్టింటికి తీసుకువచ్చే వేడుకలు నిర్వహించారు. లక్ష్మీ నరసాపురం, గొల్లలమామిడాడ పురవీధుల వెంట అమ్మవారిని ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తజన వరప్రదాయినిగా గోగులమ్మ తల్లి ప్రసిద్ధి చెందింది. 5 సంవత్సరాలకు ఒకసారి పుట్టింటికి తీసుకువచ్చి ఘనంగా జాతర నిర్వహిస్తూ ఉండటం ఇక్కడ ఆనవాయితీ, గతంలో 2021 వ సంవత్సరంలో అమ్మవారిని పుట్టింటికి తీసుకువచ్చి ఆరు నెలల అనంతరం స్వస్థలానికి అప్పగించడం జరిగిందని నేడు అమ్మవారిని అంగరంగ వైభవంగా పుట్టింటికి తీసుకురావడం జరిగిందని ఎప్పటి మాదిరిగానే ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## కోటి--కూనవరం సిమెంట్ రోడ్డుకు బెర్మ్ వేసేది ఎప్పుడు?.. పి ఆర్ అధికారుల నిర్లక్ష్యం..



కోరుకొండ సెప్టెంబర్ 6 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ మండలం కోటి-- సీతానగరం మండలం కూనవరం మధ్య సుమారు రెండు కిలోమీటర్లు దూరం వేసినటువంటి సిమెంట్ రోడ్డు సంవత్సరం దాటినప్పటికీ నేటి వరకు కూడా బెరమ్స్ వేయకపోవడం పట్ల ఇరు గ్రామాల ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిగా ఈ రెండు గ్రామాల మధ్య సిమెంట్ రోడ్డు వేసినటువంటి ఘనత ఎమ్మెల్యే బలరామకృష్ణదే. సిమెంటు రోడ్డు వేసి సంవత్సరం దాటినప్పటికీ నేటి వరకు కూడా రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ బెర్మ్ వేయకపోవడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు ప్రక్కకు వెళ్లడానికి తీవ్ర అసౌకర్యంగా ఉంది. రోడ్డు వేసినటువంటి పంచాయతీరాజ్ అధికారులు బెర్మ్ వేయకపోవడం పట్ల ఇరు గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని గురవుతున్నారు. ఇప్పటికైనా బెర్మ్ వేసి ప్రజల రాకపోకలకు అనుకూలంగా చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం పెంచుకోవాలి

### బిజెపి సీనియర్ నేత మట్టా మంగరాజుగోకవరం



గోకవరం సెప్టెంబర్ 6 జిఎస్బి వార్త : బిజెపి సీనియర్ నాయకులు బత్తుల వెంకన్న బాబు నివాసంలో గోకవరం మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర అధ్యక్షతన గోకవరం మండల బిజెపి కార్యవర్గ సమావేశం జరిగింది మండల ఇన్చార్జి పెండెం సత్యనారాయణ పార్టీ సంస్థాగత విషయాలపై చర్చించారు. ఏపీ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బిజెపి సీనియర్ నాయకులు మట్టా మంగరాజు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామపంచాయతీలో ఒక వార్డు సభ్యుడైనా బిజెపి కార్యకర్త ఉండాలని అదేవిధంగా ప్రతి మండల పరిషత్ లో బిజెపి ఎంపీటీసీ సభ్యులు ఉండాలని ప్రతి జిల్లా పరిషత్ లో బిజెపి జడ్పిటిసి సభ్యులు ఉండాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తుందని కనుక పోటీ చేయడానికి ఉత్సాహం ఉన్నటువంటి ఔత్సాహికులు తమ వివరాలను అధిష్టానానికి తెలియజేయాలని కూటమి ధర్మంలో భాగంగా పోటీ చేయవలసి ఉంటుందని అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని ఔత్సాహికుల వివరాలు తెలియచేయాలని అన్నారు. గ్రామస్థాయి నుండి స్థానిక సంస్థలలో ప్రాతినిధ్యం పెంచుకుంటేనే పార్టీ బలోపేతం అవుతుందని గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానకర్తలుగా పనిచేయాలని ప్రజల మన్ననలు పొంది గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే విధముగా పనితీరును మెరుగుపరుచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, బత్తుల వెంకన్న బాబు, జిల్లా కార్యదర్శి కోనా వెంకట సురేష్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అడపా దొరబాబు, జిల్లా కౌలు రైతుల విభాగం కార్యదర్శి పిల్లా సత్యనారాయణ, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు తొట్టామల్లేశ్వరరావు, తామర్ల రాంబాబు, ఎండపల్లి శివప్రసాద్, పిల్లా కళావతి, కే సంగీత, మండిగ వెంకన్న దొర, కర్రీ సూర్య మణికంఠ, ఉంగరాల ఆది విష్ణు, అడపా సతీష్, దాసరి నరసింహారావు, సబ్బిళ్ళవెంకటరామారెడ్డి, కుప్పాల వీరబాబు, కుసుమంచి నాగేశ్వరరావు, కామిశెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగులకు ఐఆర్ లేదు... డీఏలపై దగా!

### పీఆర్సీ పేరుతో సాగదీత... కాంట్రాక్టు కార్మికులపై పూర్తి నిర్లక్ష్యం!

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు

రాజమండ్రి, సెప్టెంబర్ 06 జి ఎస్ బి వార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల ఎప్పటినుంచో ఐ ఆర్ , పీఆర్సీ, డీ ఏ ల కోసం ఎదురు చూస్తున్నారని శనివారం ముఖ్యమంత్రి వ్యవహర్చిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగస్తులు తీవ్ర నిరాశ కు లోను అవుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందని అన్నారు ఐఆర్‌పై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయకపోవడం, రావాల్సిన ఐదు డీఏలలో కేవలం రెండు మాత్రమే ఇవ్వడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పీఆర్సీ కమిషన్‌కు స్పష్టమైన కాలపరిమితి నిర్ణయించకుండా వ్యవహరించడం సమస్యను పరిష్కరించడం కాకుండా సాగదీయడానికేనని విమర్శించారు.

ఉద్యోగులకు వెంటనే ఐఆర్ ప్రకటించాలిని డిమాండ్ చేశారు

## గొర్రిపూడి ఇంటింటికి కూటమి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి ప్రచారం లో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్తిబాబు



కరప సెప్టెంబర్ 6:(జిఎస్ బి వార్త) : కరప మండలం గొర్రిపూడి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సీనియర్ నాయకులు పిల్లి సత్తిబాబు దంపతులఆధ్వర్యంలో నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు గండి వెంకటేశ్వర ఆధ్వర్యంలో గ్రామంలో స్థానిక ప్రజలు, కూటమి నాయకులు తీన్మార్ డప్పు వాయిద్యాలు, హెరెత్తించే భజనలు, భారీ బాణాసంచా కాల్పుల మధ్య వేడుకగా నిర్వహించారు. 50 ట్రాక్టర్లతో నిర్వహించిన భారీ ఊరేగింపు గ్రామంలో పసుపు జెండాలు చేతబూని కార్యకర్తలు చేసిన నినాదాలతో గొర్రిపూడి వీధులలో ఊరేగింపు సాగింది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించే కరపత్రాలను ప్రజలకు అందజేశారు. రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, మాజీ జడ్పీటీసీలు నులుకుర్తి వెంకటేశ్వరరావు, బుంగా సింహాద్రి, క్లస్టర్ ఇంచార్జ్ మద్దూరి స్వామి, ఐటీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి గుబ్బల ప్రసాదరావు, కూటమి నాయకులు చప్పిడి రాము, కానూరి సురేష్, యనమదల వెంకటలక్ష్మి దొరబాబు, గండి శ్రీను, ఓలేటి సూర్యనారాయణ, జల్దాని నూకరాజు, అనుకుల రాంబాబు, రెడ్డి వీరవెంకట సత్యనారాయణ, పంపన కన్నారావు, పులపకూర శుభమహేష్, చాట్ర ఇమ్మానియేల్, గంజా రాంబాబు, గంటా వీరన్న చౌదరి, వాసంశెట్టి సురేష్, చీపురుపల్లి జయేంద్ర బాబు, వనుం నారాయణరావు, పేపకాయల సత్తిబాబు, స్థానిక కూటమి నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిడదవోలులో ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల పునరుద్ధరణ

### కేంద్ర సహకారంతోనే ప్రాంతీయ అభివృద్ధి:

### - రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు (జిఎస్ బి వార్త) : రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: - ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

నిడదవోలు రైల్వే జంక్షన్‌లో విశాఖపట్నం--ముంబై లోకమాన్య తిలక్ టెర్మినస్ (ఎల్టీటీ) ఎక్స్‌ప్రెస్ (18519/18520) రైలు నిలుపుదలను ఆదివారం నుంచి అధికారికంగా పునరుద్ధరించారు. ఈ సందర్భంగా నిడదవోలు రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి జెండా ఊపి రైలు రాకపోకలను ప్రారంభించారు.

నిడదవోలు ప్రజల చిరకాల కోరిక నెరవేరింది: - మంత్రి కందుల దుర్గేష్

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గ ప్రజల సుదీర్ఘకాల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్ హాల్ట్‌ను పునరుద్ధరించేందుకు కృషి చేసిన రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్ల రాష్ట్ర అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని, నిడదవోలులో ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధిపై ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. నిడదవోలు ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఇతర మౌలిక వసతుల కల్పనకు ఆమె అందిస్తున్న సహకారం అభినందనీయ మన్నారు. గతంలో నిడదవోలులో నిలిచే జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌తో పాటు ఇతర ముఖ్యమైన రైళ్ల నిలుపుదల పునరుద్ధరణకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ అంశంపై ఎంపీ ఇప్పటికే రైల్వే జనరల్ మేనేజర్‌తో చర్చించారని, దశలవారీగా మరిన్ని ప్రధాన రైళ్లకు నిడదవోలులో హాల్ట్ లభించేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్ నిలుపుదలతో ముంబైకి రాకపోకలు సాగించే వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని స్పష్టం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం సంపూర్ణ అంకితభావంతో పనిచేస్తోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని విధాలా అండగా నిలుస్తోందని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు సహా రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. కరోనా సమయంలో నిలిచిపోయిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని నిడదవోలు ప్రజలు కోరుతున్న విషయాన్ని ఎమ్మెల్యే కందుల దుర్గేష్ నేతృత్వంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని విశాఖపట్నం--ముంబై ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్‌కు నిడదవోలులో హాల్ట్‌కు ఆమోదం లభించిందన్నారు. ఇందుకు సహకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి, రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జన్మభూమి ఎక్స్‌ప్రెస్ హాల్ట్‌ను కూడా తిరిగి పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారని, ఈ విషయంపై ఇటీవల రైల్వే జనరల్ మేనేజర్‌తో చర్చించామని ఎంపీ తెలిపారు. దీనిపై సానుకూల స్పందన వచ్చిందని, త్వరలోనే సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తున్నందున, ఒక ఎంపీగా వాటి పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, నిడదవోలు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7 నుంచి పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ: ఎంపిడివో ఎంవివి.కుమార్



అడ్డతీగల,(జిఎస్‌బి వార్త)సెప్టెంబర్6: రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ విధి విధానాలను ఖరారు చేసిందని అడ్డతీగల ఎంపిడివో ఎం.వి.వి. కుమార్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2026 సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అర్హులైన వారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. అర్హత కలిగిన లబ్ధిదారులు సమీప గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ద్వారా దరఖాస్తులను నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు నమోదు అనంతరం తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని ఆయన తెలిపారు. అడ్డతీగల మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి,పెన్షన్ దరఖాస్తుల కోసం వచ్చే అర్హులైన ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎంపిడివో సూచించారు. దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందిని

## రెండున్నరేళ్లలో రూ.17 కోట్ల అభివృద్ధి జోరు.. ముమ్మిడివరంపై దాట్ల మార్క్!



ఐ . పోలవరం సెప్టెంబర్ 06 ( జీఎస్ బి వార్త) : అభివృద్ధి అంటే కేవలం మాటలు కాదు.. ప్రజలకు కనిపించే మార్పు కావాలనే లక్ష్యంతో ముమ్మిడివరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు అభివృద్ధి కార్యక్రమాలకు వేగం పెంచుతున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలను సమగ్ర అభివృద్ధి బాటలో నడిపించాలనే సంకల్పంతో ముందుకు సాగుతూ, రెండున్నరేళ్ల కాలంలోనే సుమారు రూ. 17 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు సమాచారం.

ఐ. పోలవరం.. తాళ్లరేవు.. ముమ్మిడివరం.. కాట్రేనికోన.. ఈ నాలుగు మండలాల్లో గ్రామాల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చే దిశగా అడుగులు పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా ప్రజలను వేధిస్తున్న రహదారుల సమస్యకు పరిష్కారం చూపే లక్ష్యంతో సీసీ రోడ్ల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్నారు. వర్షం వస్తే బురద.. ఎండాకాలంలో దుమ్ము.. నిత్యం ఇబ్బందికరంగా మారే అంతర్గత రహదారులకు మెరుగైన రూపు తీసుకురావాలనే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రజలు నిత్యం వినియోగించే వీధులు, ప్రధాన రహదారులకు అనుసంధానమయ్యే మార్గాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారు. "గ్రామానికి మంచి రోడ్డు అంటే.. అభివృద్ధికి మొదటి అడుగు" అనే భావనతో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రెండున్నరేళ్లలోనే సుమారు రూ. 17 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం నియోజకవర్గంలో అభివృద్ధి వేగానికి నిదర్శనంగా నిలుస్తోందని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి ప్రజలకు నేరుగా ఉపయోగపడే మౌలిక వసతులపై దృష్టి పెట్టడం ద్వారా అభివృద్ధి ఫలాలు గ్రామస్థాయికి చేరేలా చర్యలు కొనసాగుతున్నాయి. ఒక్క ప్రాంతానికే పరిమితం కాకుండా నాలుగు మండలాల్లోని గ్రామాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలనే లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి పనులతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసేలా ప్రతి వారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వినతులు స్వీకరిస్తున్నారు. గ్రామాల నుంచి వచ్చే వ్యక్తిగత సమస్యలు, సామూహిక సమస్యలు, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వినతులను పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. ప్రజల సమస్య వినడం మాత్రమే కాదు.. పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడమే లక్ష్యం అన్నట్టుగా పీజీఆర్ఎస్ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రకటించడమే కాదు.. అవి క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతున్నాయన్న అంశంపైనా దృష్టి సారిస్తున్నారు. వివిధ శాఖల అధికారులతో నిరంతర సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ సమస్యలు, ప్రజల నుంచి అందుతున్న వినతుల పరిష్కారం వంటి అంశాలపై చర్చిస్తున్నారు. ప్రజాప్రతినిధి విజయానికి నాయకులు, కార్యకర్తల సహకారం ఎంతో కీలకమనే భావనతో వారితో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తున్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడంలో నాయకులు, కార్యకర్తల సూచనలకు ప్రాధాన్యం ఇస్తూ, వారిని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తున్నారు. నాయకుడు అయినా.. కార్యకర్త అయినా.. సామాన్య ప్రజ అయినా.. అందరితో ఆత్మీయంగా మెలగడం ఆయన నాయకత్వ శైలిలో ప్రత్యేకతగా కనిపిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, వినతులను స్వీకరించడం, పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ప్రజలకు మరింత చేరువగా ఉంటున్నారు.

## జాతీయ స్థాయి కవితా పోటీల్లో టాప్ 20 డా.సుబ్బారావు



కొత్తపేట, సెప్టెంబర్06, : జాతీయస్థాయి కవిత పోటీల్లో కొత్తపేటకు చెందిన కవి గాయకుడు నటుడు అధ్యాపకుడు పాత్రికేయుడు డాక్టర్ వి వి వి ఎస్ సుబ్బారావు టాప్ 20 గా నిలిచారు. అంతర్జాతీయ కవిత సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని జాతీయ స్థాయిలో టాప్ 20 ఆన్లైన్ కవిత పోటీలు నిర్వహించారు దానిలో కొత్తపేటకు చెందిన కవి డాక్టర్ సుబ్బారావు అందించిన కవిత టాప్ 20 గా నిలిచింది ఆ మేరకు శ్రీశ్రీ కళావేదిక సంస్థ సీఈవో కళా రత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ తనకు మెమొంటో అందించినట్లు సుబ్బారావు తెలిపారు. ఇంతవరకు సుబ్బారావు కవిత్వంలో 70కి పైగా అవార్డులు అందుకున్నారు దానిని పురస్కరించుకొని సహచర కవులు అధ్యాపకులు పుర ప్రముఖులు డాక్టర్ సుబ్బారావుకు అభినందనలు తెలిపారు

## వేళంగి లో వి జె వై ఆధ్వర్యంలో జనరల్ స్టడీస్ కాంపిటీటివ్ టెస్ట్ --3 తో అవగాహన



కరప (జిఎస్ బి వార్త) : గ్రాడ్యుయేట్ గా పట్టాలు పొంది యువతరం అంతా గ్రాడ్యుయేట్ గా,విద్య వంతులు గా తీర్చి దిద్దడానికి యువత ప్రతిభ తో ముందుకు సాగుతున్నారు.ప్రతి ఆదివారం కాంపిటేటివ్ అవగాహన చేపడుతున్నారు. కరప మండలం వేళంగి లో ఆదివారం వేళంగి గ్రాడ్యుయేట్స్ యూత్ ఆధ్వర్యంలో తెలుగు రచయితలు, రచనలు, బిరుదులు అంశంపై నిర్వహించిన వీజె వై జనరల్ స్టడీస్ కాంపిటీటివ్ టెస్ట్ --3 అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు ఈ టెస్ట్‌లో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 60 బిట్స్‌కు ఒక గంట సమయం కేటాయించారు.వీరి లో ప్రతిభవంతులకు బహుమతులు అందించారు. జూనియర్స్ (7th వరకు): వి . ప్రవల్లిక భానుప్రకాశ్

ఎన్ . పవన్ సాయి వీరేంద్ర -- ఎయిమ్ కిడ్స్ ఏ . హార్ష -- అక్షర స్కూల్

సీనియర్స్ (8th ™పైగా): జె లోకేష్ సాయి మందీప్ -- MZPH స్కూల్

సి హెచ్ ప్రియాంక -- స్కూల్, సి హెచ్ యశస్విని -- MZPH స్కూల్

విజేతలకు ప్రైజ్‌లు, సర్టిఫికెట్లు సానా శ్రీను,లైబ్రేరియన్ రంగయ్య,దూళ్ల వీరేంద్ర కు ప్రశంస, బహుమతులు అపేపర్ ప్రింట్స్ దూళ్ల వీరేంద్ర స్పాన్సర్ చేసి అందించారు. మరో వారం టెస్ట్‌లో మాథ్స్ సంఖ్యామానం అంశంపై కాంపిటేటివ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు వీజీ వై ప్రతినిధులు షేక్ లాలిబాబు,చప్పిడి నరసింహ మూర్తి,పట్టా రాజశేఖర్ బాబు,ఎర్ర విక్రమ్ తెలిపారు.

## టిడిపి యువ నేత పెందుర్తి అభిరామ్ పదివేలు ఆర్థిక సహాయం..

కోరుకొండ సెప్టెంబర్ 6 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ మండలంలోని పశ్చిమ గోనగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సూరిబాబు గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టూర్ ప్రోగ్రాం కన్వీనర్ రాజానగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పెందుర్తి అభిరామ్"పెందుర్తి సేవ సమితి" ద్వారా మేడిశెట్టి సూరిబాబును పరామర్శించి, కుటుంబ సభ్యులతో ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. అనంతరం మేడిశెట్టికి పెందుర్తి అభిరామ్ 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి, తామంతా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొయ్యే సామ్యూల్, మేడిశెట్టి శ్రీను, బత్తిన సూరిబాబు, పిల్లి కోటి, మట్టాడి హరి, మేడిశెట్టి శ్యాంబాబు, వనుం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



RNI AP BIL14872/2024
వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్



# సమాజ నిర్మాణానికి గురువే కీలకం...





యు కొత్తపల్లి సెప్టెంబర్ 6(జి ఎస్ బి వార్త ) సమాజ నిర్మాణానికి గురువే కీలక భూమిక పూజిస్తాడు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉండడం వలన ఆచార్యదేవోభవ అనేది జగమెరిగిన సత్యం. విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో ఒక స్థాయిలో నిలబెట్టిన గురువును సత్కరించుకోవడం శిష్యుల సామాజిక బాధ్యతగా భావించవచ్చు. కొత్తపల్లి మండలానికి చెందిన మహాలక్ష్మి యూత్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లి ముప్పవరపు అచ్చయ్యమ్మ కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుడిపూడి మహాలక్ష్మి వద్ద చదువుకుని ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన ఎందరో శిష్యులు ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా కోటి శ్రీను, కొంగర ఉమా శంకర్ వరప్రసాద్ జోకా వెంకట పద్మ , శ్రీ వనమాడి జగన్నాథంలను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి2 పైడి రాజు కుడిపూడి. మహాలక్ష్మి,మహాలక్ష్మి యొక్క శిష్యగణం పాల్గొన్నారు

# గణేషునికి పసుపు రాట...



యు కొత్తపల్లి సెప్టెంబర్ 6(జి ఎస్ బి వార్త) ఈ నెల14వన జరగనున్న వినాయక చవితిని పురస్కరించుకుని మండల కేంద్రమైన కొత్తపల్లిలో వేణుగోపాలస్వామి ఆలయం చెంతన ఉన్న గణేషునికి బుధవారం పసుపురాటను వేశారు. వినాయక చవితికి ముందు పసుపురాటను వేసి వినాయక చవితి పనులకు శ్రీకారం చుట్టటం సాంప్రదాయంగావస్తుంది . ఈ నెల 14న జరిగే వినాయక చవితిని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు అనంతరం తొమ్మిది రోజులు విశిష్ట పూజలు నిర్వహించనున్నట్లు గణేష్ యూత్ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# నరసింహాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..



కోరుకొండ సెప్టెంబర్ 6 (జి ఎస్ బి వార్త) ప్రముఖ శ్రీ వైష్ణవ పుణ్యక్షేత్రం కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో కృష్ణాష్టమి ఉట్లోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. నరసింహస్వామి వారి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు మిగులు తిథి ప్రకారం చేస్తారు. ఈ లెక్క ప్రకారం శనివారం రాత్రి ఉట్లోత్సవం కార్యక్రమం చేయవలసి ఉండగా వర్షం వలన వాయిదా పడింది. ఈ కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మూడు ఉట్లను కొట్టారు. మొదటిది స్వామివారి ఆలయం వద్ద, రెండవది ధర్మకర్త పరాసర రంగరాజు బట్టర్ వారి ఇంటి వద్ద, మూడవది కప్పల వారి సెంటర్లోనూ ఉట్ల ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పల్లకిలో స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అర్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోరంగి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పై గ్రామస్తుల ఆగ్రహం



## ఎస్సై,హెడ్ కానిస్టేబుల్ లను సస్పెండ్ చేయాలని డిమాండ్

తాళ్ళరేవు, సెప్టెంబరు 6( జి ఎస్ బి వార్త ): కోరంగి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ లావరాజులపై పెద బొడ్డు వెంకటయ్య పాలెం గ్రామస్తులు ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద పొన్నాడ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో పాలెపు సతీష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. దొంగతనం చేసే వ్యక్తిపై కోరంగి పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఇవే కాకుండా పాలెపు సతీష్ అనేక నేరాలకు దొంగతనాలకు పాల్పడుతూ మర్డర్ కేసులలో కూడా ఉన్నారని ఆరోపించారు. పోలీస్ స్టేషన్కు న్యాయం కోసం వెళ్లే బాధితులకు ఎటువంటి న్యాయం జరగకపోకుండా అన్యాయమే జరుగుతుందని వాపోయారు. స్టేషన్లో పేదలు ధనవంతులు చిన్నాచితక తేడాలు లేకుండా ప్రతి వారి నుంచి అక్రమ వసూల్ కి పాల్పడుతున్నారని ఆరోపించారు. కోరింగి పోలీస్ స్టేషన్కు ఎంతోమంది ఎస్ఐలు వచ్చి వెళ్లారని కానీ ఇటువంటి ఎస్ఐను ఎక్కడా చూడలేదని విమర్శించారు. ఉన్నతాధికారులు స్పందించి కోరింగ్ ఎస్సై హెడ్ కానిస్టేబుల్ లావరాజులను సస్పెండ్ చేసి బదిలీ చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజల భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు దూరంగా ఉండండి..

## యానాం ఎస్పీ వరదరాజన్

యానాం (జిఎస్ బి వార్త) : భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వికసిత్ భారత్ లక్ష్య సాదనలో భాగంగా దేశ యువతను మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడకుండా రక్షించేందుకు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) రాష్ట్ర కమిటీ సూచనతో యానాం లో ఆదివారం డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ యానాం పోలీసు స్టేషన్ నుండి జెండా సెంటర్,బస్ స్టాండ్ వరకూ కొనసాగింది. ఈ ర్యాలీ ని ఎస్పీ వరదరాజన్ ప్రారంభించి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు తో డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తూ ఈగల్ టీమ్ వారికి సహకరిస్తున్న పీఎంపీలను అభినందించారు. మత్తుతో స్నేహం చేసే వారు ఒంటరై సమాజంలో ఒక్కడిగా మిగిలిపోతారని అన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని కోరారు. వీరితో పాటు సీఐ డి సురేష్ బాబు,ఎస్ఐ కౌమర్,పీఎంపీ రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు,కాకినాడ జిల్లా అధ్యక్షులు జేవీవీ సూర్యనారాయణ మూర్తి లు ప్రసంగించారు. అనంతరం షీగల్ రెస్టారెంట్ లో యానాం కన్వీనర్ చిక్కాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో కాకినాడ కు చెందిన ట్రినిటి హాస్పిటల్ వైద్య నిపుణులు న్యూరో సర్జన్ డాక్టర్ టి గౌతమ్ హను పాల్గొని మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ ను ఏవిధంగా గుర్తించాలి ఏవిధమైన ప్రాధమిక వైద్యం అందించాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీమ్ తో పాటు జిల్లా కార్యదర్శి ఎమ్డీ తానీషా,జిల్లా కోశాధికారి కె శ్రీనివాసరావు, కాకినాడ సిటీ అధ్యక్షులు సిహెచ్ ఏడుకొండలు,యానాం కో కన్వీనర్ ఎస్ రాంబాబు, డి త్రిమూర్తులు,రెహమాన్ షరీఫ్,ఆర్ సూర్యనారాయణ,సత్యనారాయణ, సుబ్బలక్ష్మి, అనంతలక్ష్మి ,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సప్త జాలాభిషేక పూజలు...

## డిసి సిబి చైర్మన్ ప్రత్యేక పూజలు



పెద్దాపురం, సెప్టెంబర్ 6, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర చంద్రశేఖర స్వామి ఆలయంలో సప్తజాలాభిషేక మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగాయి. ఆలయ అధికారి కె జగదీశ్వర రావు, ధర్మకర్తల మండలి చైర్మన్ జట్ల యుగంధర్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజల్లో కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ జరిగిన పూజల్లో ఆలయంలో కొలువై ఉన్న శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ విశ్వేశ్వరస్వామి, శ్రీ బాలాత్రిపురసుందరీ సమేత శ్రీ చంద్రశేఖరస్వామి, శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామివార్లకు సప్త పుణ్య నదుల నుంచి తీసుకువచ్చిన పవిత్ర జలాలతో ప్రత్యేక అభిషేక పూజలు, పంచామృతాభిషేకలు, సుగంధ అభిషేక పూజలు వేదపండితులు, ఆలయ అర్చకుల చే నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. వేదపండితులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు, జలాభిషేక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం వేదపండితులు తుమ్మల రామస్వామి బాబు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో పెద్దాపురం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబానికి శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జట్లా యంగాధర్, ధర్మకర్తలు విజ్జపురెడ్డి రాంబాబు, బెందులూరి స్వామి, పెద్దాపురం టౌన్ అధ్యక్షులు పాలమారాశెట్టి సత్తిబాబు, గౌరవ అధ్యక్షులు కతారి శ్రీనివాస్, సకూరు కనకరావు (సక్కు), పృధ్వి సురేంద్ర, త్రిపాగిరి చంద్రముఖి, పసుపులేటి ఫణి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ ఐ వి, ఎయిడ్స్ పై కళాజాత అవగాహన




సామర్లకోట, సెప్టెంబర్ 6, జి ఎస్ బి వార్త : సామర్లకోట బస్టాండ్ సెంటర్ లో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి చే కాకినాడ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో వీధి నాటిక కళాబృందం వీర్నాలకృష్ణ చైతన్య కళాభారతి వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ప్రజలలో హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన, తీసుకోవలసిన జాగ్రత్తలు కళా జాతర ద్వారా వివరించారు. హెచ్ఐవి అనేది అంటూ వ్యాధి కాదు, అంటించుకునే వ్యాధి అని దీనికోసం ఎవరు భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదని, షుగర్, బీపీ వ్యాధులు ఎలాగనో ఇది కూడా అంతేనని ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండి ఇతరులకు తెలియజేయాలని కళా జాతర ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ కాకినాడ టి రాజా కరుణ్ కుమార్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం సోంబాబు, ఎఎన్ఎం, పి రామాంజనేయులు, ఓ ఆర్ డబ్ల్యూ కె అశోక్ కుమార్ కళాకారులు, దువ్వూరి శేషు కుమారి, గుబ్బల శ్రీనివాసరావు, వీర్నాల ప్రకాష్,రాజ్ వీర్నాల మనోహర్, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# దేవస్థానం అధికారులకు పదోన్నతులు ఆదేశాలు జారీచేసిన ఈఓ



అన్నవరం, (జి ఎస్ బి వార్త), సెప్టెంబర్ - 6. : అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఇటీవల ఖాళీ అయిన స్థానాలలో ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు అధికారులకు పదోన్నతులు కల్పించి భర్తీ చేసారు. ప్రస్తుతం సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న పర్చూరి కృష్ణప్రసాద్ కు సీనియారిటీ ప్రాతిపదికన ఏఈఓ గా నియమిస్తూ ఈఓ ఆదివారం ఆదేశాలు జారీ చేసారు. అలాగే ఇప్పటివరకూ ఇన్చార్జి సూపరింటెండెంట్లుగా కొనసాగిన పోల్నాటి లక్ష్మీనారాయణ, గంటా విష్ణు లను పూర్తి స్థాయి సూపరింటెండెంట్లుగా నియమిస్తూ ఈఓ వారికి ఉత్తర్వులు అందజేశారు. పదోన్నతి పొందిన వీరికి దేవస్థానం అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేసారు.

# పిడుగుపాటుకు రైతు మృతి

## ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ విచారం

పిఠాపురం (జిఎస్ బి వార్త) : పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని యు.కొత్తపల్లి మండలం, పాత ఇసుకపల్లి గ్రామంలో పిడుగుపాటుకు గురై రైతు పి. నూకరాజు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ఆదివారం సాయంత్రం నూకరాజు తన కుమారుడితో కలిసి పొలం పనుల్లో ఉండగా పిడుగుపాటుకు గురైనట్లు, ఈ ఘటనలో నూకరాజు అక్కడికక్కడే మృతి చెందగా, ఆయన కుమారుడు తీవ్రంగా గాయపడినట్లు కలెక్టర్ తెలిపారు. మృతుడి కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం నుంచి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, గాయపడిన కుమారుడికి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. నూకరాజు కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వర్షాలు కురిసే సమయంలో పొలం పనుల్లో ఉన్న రైతులు, అలాగే బహిరంగ ప్రదేశాల్లో ఉన్న ప్రజలు తక్షణం సురక్షిత ప్రాంతాలను ఆశ్రయించే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ డిజైన్, డీపీఆర్ పనులు ప్రారంభం

## ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక పర్యవేక్షణలో సర్వే ప్రారంభించిన ఐఐటీ మద్రాస్ తీర ప్రాంతం వెంబడి ఐదుగురు సభ్యుల నిపుణుల బృందం డ్రోన్ సర్వే



పిఠాపురం (జిఎస్ బి వార్త) : పిఠాపురం నియోజక వర్గంలోని ఉప్పాడ తీర ప్రాంతవాసుల దశాబ్దాల కల సాకారం దిశగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణం దిశగా కీలక అడుగులు ప్రారంభమయ్యాయి. రక్షణ గోడ నిర్మాణానికి సాంకేతిక సహకారం అందించేందుకు ఒప్పందం చేసుకున్న ఐఐటీ- మద్రాస్ పనిని ప్రారంభించింది. రూ. 323 కోట్లనేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫండ్‌తో నిర్మితమవుతున్న ఈ రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి డిజైన్, డీపీఆర్ రూపకల్పన కోసం ఐదుగురు సభ్యులతో కూడిన ఐఐటీ మద్రాస్ ప్రతినిధి బృందం అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞానంతో సముద్ర గర్భంలోనూ, తీర ప్రాంతం వెంబడి సర్వే చేపట్టింది. తీర ప్రాంత ఇంజినీరింగ్, సముద్ర పరిశోధనల్లో విశేష అనుభవం కలిగిన ఐఐటీ మద్రాస్ నిపుణుల బృందం గత వారం రోజులుగా ఉప్పాడ తీర ప్రాంతంలో క్షేత్రస్థాయి సర్వేలు చేపట్టింది. అధునాతన డ్రోన్లతోపాటు బీచ్ ప్రొఫైలింగ్, తీర ప్రాంతాల మ్యాపింగ్ కోసం ట్రింబుల్ ఆర్980 జీఎన్ఎస్ఎస్ ఆర్టీకే సాంకేతికతను వినియోగిస్తున్నారు. తీర ప్రాంత భౌగోళిక పరిస్థితులు, సముద్ర అలల ప్రభావం, తీర కోత తీవ్రత, భూభాగ మార్పులు, సముద్ర ప్రవాహాల దిశలు వంటి అంశాలపై సమగ్ర అధ్యయనం చేస్తున్నారు. నీటి అడుగు భాగం నుంచి బీచ్ వరకు ఇసుక కణాల సేకరణ, సమగ్ర అధ్యయనం సాగుతోంది. వీటితోపాటు ఉప్పాడ తీర ప్రాంతం వెంబడి ఇసుక, మట్టి అవశేషాల నమూనాలు సేకరించి, శాస్త్రీయ అధ్యయన ప్రక్రియ కొనసాగిస్తున్నారు. బాతిమెట్రిక్ సర్వే ద్వారా సముద్రపు లోతు, సీ బెడ్ స్థాయిలు, వాటి మార్పులను గుర్తిస్తున్నారు. బీచ్ ఆకృతి, వాలు, ఎత్తుపై అధ్యయనం కొనసాగుతోంది. షోర్‌లైన్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. తీర ప్రాంత కోతను అంచనా వేయడంలో ఈ అధ్యయనం కీలక పాత్ర పోషిస్తుంది. ఉప్పాడ సముద్ర తీరం వెంబడి ప్రతిపాదిత రక్షణ గోడ నిర్మాణానికి అనువైన అలైన్‌మెంట్‌ను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. భవిష్యత్తులో సముద్ర కోత ప్రభావాన్ని సమర్థవంతంగా, సుదీర్ఘకాలం ఎదుర్కొనే విధంగా డిజైన్ రూపకల్పనకు ఈ సర్వే ఉపయోగపడుతుంది. ఈ బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఐఐటీ మద్రాస్ ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి డిజైన్, డీపీఆర్ తదితర సాంకేతిక అంశాలపై దృష్టి సారించనుంది. గత నాలుగు దశాబ్దాలుగా ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు సముద్ర కోత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే వందల ఎకరాలు, పలు గ్రామాలు సముద్ర గర్భంలో కలిసిపోయాయి. ఎంతో మంది నిర్వాసితులు కాగా, రైతులు వందల ఎకరాల పంట భూములను సైతం కోల్పోయారు. ఈ సమస్య పరిష్కారానికి నడుం బిగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సముద్ర కోత సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో చర్యలు చేపట్టారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (చీణహీూ) ప్రతిపాదన మేరకు సీ ప్రొటెక్షన్ వాల్ , గ్రోయిన్ ఫీల్డ్, హోప్ ఐలాండ్ పరిసరాల్లో ప్రకృతి ఆధారిత తీర రక్షణ చర్యలు చేపట్టేందుకు ఆమోదం లభించింది. అందుకు అనుగుణంగా డీపీఆర్ రూపకల్పన పనులు ప్రారంభమయ్యాయి. పవన్ కళ్యాణ్ ఈ పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. పిఠాపురం పర్యటన సందర్భంగా డిజైన్, డీపీఆర్ పై ఐఐటీ మద్రాస్ నిపుణుల బృందంతో చర్చించనున్నారు. నిర్ణీత గడువు లోపు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా డిజైన్, డీపీఆర్ రూపకల్పన సమాంతరంగా పర్యావరణ, తదితర అనుమతుల ప్రక్రియ పూర్తి చేసి ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

# గోదావరిలో గల్లంతైన కుటుంబం మృతదేహాలు గుర్తింపు



(జిఎస్ బి వార్త) : పశ్చిమ గోదావరి జిల్లా చించినాడ వద్ద గోదావరిలో దూకి కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. భార్యాభర్తలు తమ ఇద్దరు పిల్లలతో కలిసి గోదావరిలో దూకారు. పద్మ అనే మహిళను స్థానికులు కాపాడారు. మరో ముగ్గురి కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. సఖినేటిపల్లి మండలం దిండి వద్ద ముగ్గురి మృతదేహాలు గుర్తించారు. మృతులు శ్రీనివాస్ (45), ఈశ్వర్ (16), నిత్యశ్రీ(15)గా గుర్తించారు.

# చైనా మాస్టర్స్ టైటిల్ సాధించిన అమలాపురం కుర్రాడు సాత్విక్ సాయిరాజ్

## రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు



చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టైటిల్‌ను సాధించిన భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి--చిరాగ్ శెట్టికి రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కోనసీమ అమలాపురానికి చెందిన సాత్విక్ సాయిరాజ్ మరోసారి ప్రపంచ స్థాయిలో భారత కీర్తిని చాటడం గర్వకారణమని ఎంపీ పేర్కొన్నారు. అద్భుతమైన పోరాట స్ఫూర్తితో సాత్విక్--చిరాగ్ జోడీ 21--13, 21--17తో వరుసగా రెండు గేమ్‌లు గెలిచి టైటిల్‌ను కైవసం చేసుకోవడం ప్రశంసనీయమన్నారు. 2026లో సాత్విక్--చిరాగ్ జోడీకి ఇది రెండో టైటిల్ కావడం వారి అద్భుతమైన ఫామ్‌కు నిదర్శనమని సానా సతీష్ బాబు అన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన పధకానికి రూ. 1,11,111/- విరాళం

అన్నవరం,(జి ఎస్ బి వార్త), సెప్టెంబర్ - 6. ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వామివారి నిత్యాన్నదాన పథకానికి ఆదివారం నర్సీపట్నానికి చెందిన వాడపల్లి రమేష్ శర్మ , సూర్య కుమారి దంపతులు 1,11,111/- రూపాయలు అన్నదానికి విరాళంగా, దేవస్థానం ఈఓ ఎన్. ఎస్. చక్రధరరావుకు అందజేశారు. దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ ఏటా జూలై 1వ తేదీన అన్నదానం జరిపించాలని ఈఓ ను కోరారు. ఈ సందర్భంగా ఈఓ దాతలను అభినందించి సత్యదేవుని ఫొటో, ప్రసాదం అందజేశారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.